APTEL /26/A1193

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 6 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 సోమవారం 23 ఫిబ్రవరి 2026 వెల : 05/-



# పోస్టల్ సేవలు వెలకట్టలేనివి

- గుంటూరులో గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో సిఎం
- ఉద్యోగులకు త్వరలో ఎలక్ట్రిక్ స్కూటర్లు
- కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

గుంటూరు : తపాలా ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని, దేశంలో సాంకేతికత పెరిగినా వారి సేవలు కొనసాగుతున్నాయని, వీరిలో ఉన్న మానవత్వం వల్ల ఇప్పటికీ తగిన గుర్తింపు ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరులో ఆదివారం డాక్ సేవక్ రాష్ట్ర సమ్మేళన్ (పోస్టుమాస్టర్స్) జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి గ్రామీణ పోస్టు మాస్టర్లు హాజరయ్యారు. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి సిఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గన్నారు. ఉత్తమ డాక్ సేవక్‌లను అవార్డులతో సత్కరించారు. వీరికి ప్రత్యేకంగా రూపొందించిన డ్రస్ కోడ్, బ్యాగ్, టోపీ, ఇతర కానుకలతో ఉద్యోగులను జ్యోతిరాదిత్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. తపాలా సేవలకు 150 ఏళ్ల చరిత్ర ఉందని, ఇప్పటికీ గ్రామాల్లో వీరి సేవలు కొనసాగడం ముదావాహమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలకంగా పని చేశారని గుర్తు చేశారు. ఎంత టెక్నాలజీ వచ్చినా మానవత్వంతో పని చేసేది డాక్ సేవకులేనని, డాక్ సేవకులు లేకపోతే గ్రామీణ ప్రాంతంలో లాజిస్టిక్ వ్యవస్థ ఉండదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ పథకాలకు వీరి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. మెషిన్లు, ఎఐ ద్వారా ఏ పనైనా జరుగుతుంది కానీ మనిషి ఇచ్చే హ్యూమన్ టచ్ డాక్ సేవకులు మాత్రమే ఇవ్వగలరని కొనియాడారు. బాగా చదువుకున్నవాళ్లు గ్రామాల్లో ఉండి ప్రజలకు సేవ చేసేందుకు పోస్టల్ జాబ్ చేస్తున్నారని చెప్పారు. గ్రామీణ డాక్ సేవక్‌లకు త్వరలో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇవ్వనున్నట్లు జ్యోతిరాదిత్య తెలిపారు. ప్రధానంగా గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులకు కనీస మౌలిక సదుపాయాలు లేవని గుర్తించి, తాను కేంద్ర ఆర్థిక మంత్రికి నిధుల కోసం ప్రతిపాదనలు ఇచ్చానని తెలిపారు. గ్రామీణ డాక్ సేవక్‌ల పిల్లలకు కేంద్రీయ విద్యాలయాలల్లో సీట్లు ఇప్పిస్తున్నామని, తపాలా వ్యవస్థపై ప్రజలల్లో ఇంకా విశ్వాసం ఉందని తెలిపారు. ఎన్ని ఉపద్రవాలు వచ్చినా గ్రామీణ డాక్ సేవక్‌లు తగ్గేదేలే అన్నట్టుగా పనిచేస్తున్నారని పుష్ప సినిమా డైలాగులను ఆయన ప్రస్తావించారు. గుంటూరు నుంచి మిర్చి ఇతర దేశాలకు, రాష్ట్రాలకు చేరవేయడంలో పోస్టల్ శాఖ కూడా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పార్శిల్, మెయిల్ నెట్ వర్క్‌లో వేగం పెరగాలన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తపాలా సేవలకు కేంద్రం రూ.35 కోట్లు ఖర్చుపెడుతుంటే రూ.13 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. తపాలా శాఖను లాభాల్లోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సభలో పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు సురేంద్రకుమార్, శ్రీదేవి, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, స్థానిక ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ తదితరులు పాల్గన్నారు.

# జగన్‌కు లోకేశ్ ఘాటు కౌంటర్..

## మీది కపట ప్రేమ అంటూ ఫైర్



ఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. పెట్టుబడుల వాతావరణాన్ని దెబ్బతీసిన జగన్ ఇప్పుడు దేశ ప్రతిష్ఠ గురించి మాట్లాడటం కపట ప్రేమను ప్రదర్శించడమేనని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఢిల్లీ ఏఐ సదస్సులో జరిగిన నిరసన దేశానికి తలవంపులు తెచ్చిందని, రాజకీయ విబేధాలున్నా ప్రపంచ వేదికపై దేశ గౌరవాన్ని కించపరచవద్దని జగన్ వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన లోకేశ్, జగన్ గతాన్ని గుర్తు చేస్తూ పలు ఆరోపణలు చేశారు. 'భారత్‌లో పెట్టుబడుల వాతావరణానికి అందరికంటే ఎక్కువ నష్టం కలిగించిన వ్యక్తి, ఇప్పుడు నకిలీ సానుభూతి ప్రదర్శిస్తున్నారు. ఈ కపటత్వం ఆశ్చర్యం కలిగిస్తోంది' అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ గతంలో తీసుకున్న పలు నిర్ణయాలను లోకేశ్ ఏకరువు పెట్టారు. 2017లో ఇన్వెస్ట్‌మెంట్ సదస్సును అడ్డుకునేందుకు విమానాశ్రయంలో ధర్నా చేశారు. 2019లో అంతర్జాతీయ పెట్టుబడిదారులతో కుదిరిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారు.

# పోలీసులకు లొంగిన

## దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి

- మరో 20 మంది మావోయిస్టులు కూడా..
- నేడో, రేపో ప్రకటించనున్న డిజిపి



హైదరాబాద్ : దేశంలో సిపిఐ (మావోయిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు మరో కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డిలు ఎట్టకేలకు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయారు. వారితో పాటు మరో 20 మంది మావోయిస్టులు కూడా లొంగిపోయారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 17 మంది మావోయిస్టులు మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని డిజిపి ఇటీవల ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఎస్ఐబికి చెందిన స్పెషల్ ఆపరేషన్ టీం రాష్ట్ర సరిహద్దుల్లో విశ్వసనీయమైన సమాచారంతో జరిపిన ప్రత్యేక ఆపరేషన్ దేవ్‌జీ, రాజిరెడ్డి బృందం లొంగుబాటుకు కారణంగా తెలుస్తోంది. దేవ్‌జీ, మల్లారాజిరెడ్డి బృందం లొంగుబాటుపై ఒకట్రెండ్రోజుల్లో రాష్ట్ర డిజిపి నుంచి అధికారిక ప్రకటన లేదా మీడియా సమావేశం ద్వారా వెల్లడి కావచ్చని తెలుస్తోంది. కాగా మావోయిస్టు అగ్రనేత ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవ్‌జీ లొంగుబాటు వ్యవహారాన్ని కేంద్ర హోం శాఖ సైతం సునిశితంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం.

# అవిముక్తేశ్వరానంద సరస్వతిపై పోక్సో కేసు

- యుపి ప్రత్యేక కోర్టు ఆదేశం
- మైనర్ బాలికలపై స్వామి అత్యాచారయత్నం



ప్రయాగ్‌రాజ్ : ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతిపై పోక్సో కేసు నమోదు చేయాలని ప్రయాగ్‌రాజ్ ప్రత్యేక కోర్టు యుపి పోలీసులను ఆదేశించింది. గత నెలలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మాఘ మేళా సందర్భంగా నిందితుడు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఇద్దరు బాలికలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మతపరమైన సేవ, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు నటిస్తూ సరస్వతి ఈ చర్యలకు పాల్పడ్డారని వారు పోలీసులకు తెలిపారు. అయితే పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీంతో బాధితులు కోర్టును ఆశ్రయించారు. దీనిపై పోక్సో కోర్టు అదనపు సెషన్స్ జడ్జి వినోద్ కుమార్ చౌరాసియా విచారించారు. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా దర్యాప్తు జరపాలని, బాధితుల గౌరవాన్ని కాపాడాలని పోలీసులను ఆదేశించారు. మాఘ మేళా అనేది ఏటా జరిగే జాతర. ఇందులో గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేయడానికి యాత్రికులు అధిక సంఖ్యలో హాజరవుతారు. ఆ సమయంలో వందలాది మంది సాధువులు, మత పెద్దలు సంగం వద్ద తమ శిబిరాలను ఏర్పాటు చేసుకుంటారు.

# ఇంటర్ పరీక్షలు



అమరావతి : ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 10,57,312 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 5,31,171 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,26,141 మంది పరీక్షలు రాయనున్నారు. మార్చి 24 వరకు జరగనున్న పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 1,537 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు బోర్డు కార్యదర్శి పి రంజిత్ బాషా వెల్లడించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ సిసిటివి కెమెరాల నిఘా ఉంటుందని, జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో జిల్లా స్థాయి పరీక్షా కమిటీలు (డిఇసి), ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు నిరంతరం తనిఖీలు చేస్తాయని పేర్కొన్నారు. పరీక్ష సమయం దాటి నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని, విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అత్యవసర సమస్యల కోసం బోర్డు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబరు 18004251531కు ఫోన్ చేయాలని వెల్లడించారు.

# భారత్‌కు సొంత ఆపరేటింగ్ సిస్టమ్ లేకపోవడం సిగ్గుచేటు

## - కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా



న్యూఢిల్లీ : సుమారు 150 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు సొంతంగా ఆపరేటింగ్ సిస్టమ్ లేకపోవడం సిగ్గుచేటని ప్రఖ్యాత టెలికాం ఇంజనీర్, కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ ఛైర్మన్ శామ్ పిట్రోడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర దేశాలకు సేవ చేసేందుకే భారత నైపుణ్యాలు దోహదపడుతున్నాయని ఆయన విమర్శించారు. ఢిల్లీలో ఎఐ సదస్సు నేపథ్యంలో ఒక యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పిట్రోడా ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత యువతలో ఎంతో ప్రతిభ ఉంది. వారి నైపుణ్యాలను వినియోగించడంలో భారత్ విఫలమైంది. మన యువతను ఇతర దేశాలు విరివిగా వాడుకుంటున్నాయి. ప్రోగ్రామింగ్, బ్యాంకింగ్, న్యాయశాస్త్రం, పరిశ్రమలు.. ఇలా ఎన్నో రంగాల ఆవిష్కరణల్లో మన యువతే ప్రధాన పాత్ర వహిస్తోంది. సుమారు 150 కోట్ల జనాభా ఉన్న భారత్‌లో మైక్రోసాఫ్ట్‌లాంటి కంపెనీ లేదు. మన ప్రతిభతో కనీసం ఫోన్‌కు సంబంధించిన ఆపరేటింగ్ సిస్టమ్‌ను కూడా తయారు చేయలేకపోయాం'' అని పిట్రోడా వ్యాఖ్యానించారు. అయితే ఆయన వ్యాఖ్యల పట్ల బిజెపి ఆగ్రహం వ్యక్తం చేసింది. పిట్రోడా అబద్ధాలతో భారత్‌ను ఎగతాళి చేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా పేర్కొన్నారు.

# కన్నెగంటి త్యాగం చిరస్మరణీయం..!

## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





దుర్గి: ఆర్ సి ఇన్చార్జి ఫిబ్రవరి 22 నేటి శుభోదయం :తొలితరం స్వాతంత్ర్య సమరయోధులు, పుల్లరి ఉద్యమ వీరుడు స్వర్గీయ కన్నెగంటి హనుమంతు త్యాగం చిరస్మరణీయమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వివరించారు. ఆదివారం మండల కేంద్రంలో కన్నెగంటి 104వ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పూలమాలలతో ఆయనకు నివాళులర్పించి, అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి, ప్రాణాలర్పించి ధన్యులు కన్నెగంటి అని కొనియడారు. ఎంతో స్ఫూర్తివంతమైన కన్నెగంటి ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకుని, అఖండ భారతదేశ నిర్మాణానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హ్యాపీ సండే ముఖ్యఅతిథిగా

## ఎమ్మెల్యే రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 22 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం ప్రేమ్ కిరణ్) : జంగారెడ్డిగూడెం పట్టణంలో హ్యాపీ సండే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ హ్యాపీ సండే లో డాన్సులతో అలరించిన కూటమి నాయకులు హ్యాపీ సండే నిర్వహించడం చాలా సంతోషంగా ఉందం టున్న పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ జంగారెడ్డిగూడెం పట్టణంలో మున్సిపల్ కమీషనర్ రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హ్యాపీ సండే వేడుకల్లో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒకరికి ఆదర్శంగా నిలిచేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను అభినందిచారు హ్యాపీ సండే కార్యక్రమం ప్రజలను అలరించి యువకులు నృత్యాలు,పాటలు ఆటలు ప్రజలను ఆకట్టుకునేలా ఉన్నాయని యువతలో చైతన్యం నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రెండు నాలుగు ఆదివారాలలో పురపాలక కార్యాలయ పరిధిలో ఉన్న పార్కుల్లో హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహిస్తుంది అని ఇందులో భాగంగా జంగారెడ్డిగూడెం మున్సిపల్ పరిధిలో ఉన్న పార్కులో హ్యాపీ సండే నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని జంగారెడ్డిగూడెం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా ఎక్కువ పార్కులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని చింతలపూడి ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు అనంతరం సి.యం.ఆర్.యఫ్. లబ్ధిదారులు సుమారు పదహార్ మందికి ఆరు లక్షల ఎనభై వేల రెండు వందల పదిహేను రూపాయలు చెక్కులను అందించడం జరిగింది లబ్దిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో



ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ఆపదలో అభయహస్తం అందిస్తూ ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మాకు భరోసా ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి ఎంపీ ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా బాధితులకు అందజేశారు ఈకార్యక్రమంలో జెడ్.పి.టి.సి పోల్నాటి బాజ్జి మండల అధ్యక్షులు కుక్కల మాధవరావు పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి సీనియర్ నాయకులు పరిమి సత్యనారాయణ రావూరి కృష్ణ పెనుమార్తి రామ్ కుమార్ బొబ్బర రాజ్ పాల్ గుమ్మడి ప్రసాద్ అర్జుల మురళి అల్లూరి రామకృష్ణ మారిశెట్టి సత్యనారాయణ గురుజు ఉమామహేశ్వరి కొప్పాక శ్రీనివాసరావు బిజెపి అధ్యక్షులు సుధాకర్ ఇనగడప రామాంజనేయులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# షేక్ ముస్తఫా పరామర్శించిన

## ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ కొండ్రెడ్డి కిషోర్

జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 22 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం ప్రేమ్ కిరణ్ ): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ వాక్ఫ్ బోర్డు చైర్మన్ పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అయిన షేక్ ముస్తఫా తల్లి షేక్ సుఫియా బేగం ఇటీవల మృతి చెందారు షేక్ ముస్తఫా ని చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ కొండ్రెడ్డి కిషోర్ మున్సిపల్ కమిషనర్ కెవి రమణ రావూరి కృష్ణ అబ్బిన దత్తాత్రేయ తోటికుంట దుర్గారావు పరిమి సత్తిపండు మాణికల సూరిబాబు



కోనేటి చంటి తోటికుంట రాము దాకారపు కృష్ణ షేక్ యాకోబు షేక్ నజీర్ భాష మహమ్మద్ రఫీ పొదిలి ఫణి శర్మ పాకనాటి కాశి కొండేటి నాగు షేక్ అల్లావుద్దీన్ దాసరి అప్పారావు కంకిపాటి సుబ్బారావు మందపల్లి మాధవి తానిగడప సుమలత దితరులు పరామర్శించి సానుభూతి తెలియజేశారు

# నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరువబోతున్న 403 మంది విద్యార్థులు..


చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): ఇంటర్మీడియేట్ రెగ్యులర్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 23 నుండి ప్రారంభం కాబోతున్నాయి. చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో స్థానిక కేజీబీవి బాలికల కళాశాల విద్యార్థినులు, గురుకులం జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మొత్తం కలిపి 403 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని,అందులో 366 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 37 మంది విద్యార్థులు బ్యాక్ లాగ్ పరీక్షలు రాసే విద్యార్థులు ఉన్నారని పరీక్షల ముఖ్య నిర్వహణాధికారి స్వామీ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గోవింద్ ఒక ప్రకటనలో




తెలిపారు.అనంతరం పరీక్షల ముఖ్య నిర్వహణాధికారి స్వామి మాట్లాడుతూ పరీక్షలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు చేశామని,విద్యార్థులు త్రాగడానికి మంచినీటి వసతిని మరియు అన్ని తరగతి గదులలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి ఫాన్స్ అమార్చమని తెలిపారు.విద్యార్థులు ఒక అర్ధ గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని,దూరం నుండి వచ్చే విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి రావడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, నిమిషం ఆలక్ష్యం అయినా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఇవ్వబోమని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ అధికారి గోవింద్ పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను

## సందర్శించిన ఏఎస్పీ




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని చింతూరు ఖంజూ బొడ్డు హేమంత్ ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చ్ 23 వరకు జరగబోతున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు చేసిన ఏర్పాట్లు గురించి కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రూములోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. మాస్ కాపీయింగ్ జరక్కుండా చూడాలని కోరారు. పోలీస్ బందోబస్తు కు ఎంతమందిని పంపాలో అడిగి తెలుసుకున్నారు. పరీక్షల విధానంపై సూచనలు సలహాలు కళాశాల సిబ్బందికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీతో పాటు చింతూరు ఎస్సై రమేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక లోడు సరఫరా చేసే విద్యుత్తు సబ్ స్టేషన్ల నిర్మాణాలు చేపడుతున్నాం

## పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్




పెనమలూరు, ఫిబ్రవరి 22( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రజలకు విద్యుత్ వినియోగంలో హెచ్చు తగ్గులు నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా 4 కోట్ల 20 లక్షల రూపాయలతో 33/11కే. వి. సబ్ స్టేషన్ నిర్మాణాలు చేస్తున్నామని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ఆదివారం పెనమలూరు మండలం పెదపులిపాక గ్రామంలో 4.20 కోట్ల నిధులతో నిర్మాణం చేయబోయే విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు.రాబోయే వేసవి కాలంలో ప్రజలకు విద్యుత్ వినియోగంలో హెచ్చు తగ్గులు నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా అధిక లోడు అందించేలా సబ్ స్టేషన్లను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 4.20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించామన్నారు. వేసవి కాలంలో పిల్లలందరూ శెలవులకు ఇంటి దగ్గర ఉండటంతో, ఏసీ ఫ్రిడ్జ్ వాడకం ద్వారా అధిక లోడ్ పడడం వలన విద్యుత్ వినియోగం జరుగుతుందని,దీని వలన ప్రజలందరికీ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగి ఇబ్బందులు పడకూడదని,ముందస్తుగా అధిక లోడ్ విద్యుత్ సరఫరా చేయగలిగేలా సబ్ స్టేషన్ల నిర్మాణం చేస్తున్నామన్నారు. మార్చి నెలాఖరు కల్లా నిర్మాణాలు పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు విద్యుత్ అధిక లోడ్ వినియోగం వలన కరెంటు బిల్లులు కూడా అధికంగా వస్తాయని, బిల్లులకు తక్కువగా వచ్చేలా, లేదా ఉచితంగా వినియోగం చేసుకునేలా,ప్రభుత్వం సోలార్ ఎనర్జీ,విండ్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ లను ప్రతిపాదించి,సబ్సిడీ ద్వారా అందిస్తుందని, ప్రజలందరూ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వెలగపూడి శంకర్ బాబు అనుమల ప్రభాకర్ కోయ ఆనందప్రసాద్ శొంఠి శివరామా ప్రసాద్, సంఘపు రంగారావు పీత గోపీచంద్ తుమ్మల రాంకుమార్ తాతపూడి గణేష్ ఎలుకలు విజయేంద్ర ముసునూరు శ్రీనివాస్ ముసునూరు శ్రీధర్ ముసునూరు నిర్మల్ కుమార్ మేక స్వాతి పందుల రజిని కార్యకర్తలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదుర్రు గ్రామం ఎస్సీ కమ్యూనిటీ స్మశాన వాటిక స్థలం కొరకు గ్రామస్తులు

## MLA శ్రీరాశీ రాజగోపాల్ కు వినతిపత్రం అందజేత

ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 22(బేతురంగా, నేటి శుభోదయ) పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రు గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇప్పటివరకు అధికారికంగా స్మశానవాటిక స్థలం లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని గౌరవ శాసనసభ్యులు శ్రీరాశీ రాజగోపాల్ తాతయ్య దృష్టికి గ్రామం లోని ఎస్సీ కమ్యూనిటీ



కు చెందిన కొందరు గ్రామ నాయకులు పొల్లంపల్లి డ్యామ్ ఛైర్మెన్ పొన్నం బాలాజీ గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు కంచెటి రాంబాబు వారితో కలిసి వివరించడం జరిగింది ఈ విషయంపై స్పందించిన గౌరవ ఎమ్మెల్యే తాతయ్య ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడివెంటనే పరిష్కరించవలసిందిగా కోరడం జరిగింది

# లక్ష్యాలకు అనుగుణంగా వేసవి సీజన్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాం

-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
-పట్టణంలో అభివృద్ధి పనుల ప్రగతి పై.... మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశమైన ఎమ్మెల్యే
-డివైడర్లపై గ్రీనరీ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
-అమృత్ 2.0 కింద రూ.110కోట్లతో వాటర్ సప్లై ప్రాజెక్టుకు టెండర్లు పూర్తి: ఎమ్మెల్యే

గుడివాడ ఫిబ్రవరి 22 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ ) ప్రస్తుత వేసవి సీజన్లో లక్ష్యాలకు అనుగుణంగా గుడివాడ పట్టణంలో అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వాటర్ ప్రాజెక్ట్, డ్రైనేజీల అభివృద్ధికి అమృత్ 2.0,యు. ఐ. డి. ఎఫ్ కింద పెద్ద ఎత్తున విడుదల కానుండటంతో పాటుగా మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు పట్టాలెక్కనున్నట్లు ఆయన తెలిపారు. గుడివాడ పురపాలక సంఘ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కమిషనర్ సింహాద్రి మనోహర్, అధికారులు పాల్గొని అభివృద్ధి నివేదికలను ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ స్పెషల్ ఫండ్, సి ఆర్ డి ఏ, ఇతర నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు ఏరియాల వారిగా ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు.గుడివాడ పట్టణంలోని డివైడర్ లపై ఉన్న గ్రీనరీ నిర్వహణపై ఎమ్మెల్యే రాము అసంతృప్తి వ్యక్తం చేశారు.నిబంధనల ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ల బిల్ ఫైల్ సిద్ధం చేసి పంపితే ఉన్నత స్థాయిలో మాట్లాడి కాంట్రాక్టర్లకు నిధులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటానని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ప్రధానంగా శాఖల మధ్య సమన్వయం చేసుకుంటూ, వేసవి సీజన్లో లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా ప్రణాళిక బద్ధ చర్యలు తీసుకోవాలని సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమయ్యే లోపు ప్రత్యేక శ్రద్ధతో సీసీ డ్రెయిన్లు, కల్వర్టులు,రహదారుల నిర్మాణం,పలు అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా తీసుకోవాల్సిన చర్యలపై ఆదివారం సమావేశం నిర్వహించామన్నారు. అభివృద్ధి పనుల వేగవంతం, గ్యాంగ్ వర్క్ ల ద్వారా డ్రైనేజీలలో చెత్త తొలగింపు, తదితర ప్రజా సమస్యలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.ప్రభుత్వ స్పెషల్ గ్రాండ్ నిధులు రూ.10కోట్లతో న్యూ ఇందిరా కాలనీ,1, 2, 3, 5, 11, 25 వార్డులలో



అభివృద్ధి పనులు పూర్తి కాగా, ధనియాల పేట, వాంబే కాలనీలో పనులు జరుగుతున్నట్లు చెప్పారు.సి.ఆర్డి.ఏ.రూ.8 కోట్ల నిధులతో ఐ లవ్ గుడివాడ, పీవీ జెండా పాయింట్ బ్యూటిఫికేషన్ పనులు పూర్తికాగా, చిన్న కార్ల స్టాండ్, ఆర్డీవో కార్యాల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. వేసవి సీజన్ పూర్తయ్యేలోపు బైపాస్ రోడ్డు డ్రైన్ నిర్మాణంతో పాటుగా, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. టిడ్కో కాలనీలో ట్యాంకర్ల వినియోగాన్ని తగ్గించి,నేరుగా వాటర్ ట్యాంకుల్లోనే మున్సిపల్ పైపుల ద్వారా నీటిని నింపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక అమృత్ 2.0 పథకం కింద రూ. 110 కోట్లతో వాటర్ సప్లై ప్రాజెక్టుకు టెండర్లు ప్రక్రియ పూర్తయినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. యు. ఐ. డి. ఎఫ్. పథకం ద్వారా పట్టణంలోని డ్రైనేజీల అభివృద్ధికి భారీగా నిధులు రానున్నాయని, నిధులకు సంబంధించి డి పి ఆర్ కూడా తయారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. మున్సిపల్ డి.ఇ సతీష్ చంద్ర, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు,ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# ముత్యాల గ్రామ సర్పంచ్ తన భర్తకు
## ప్రాణ హాని ఉంది అని ఆరోపిస్తున్న షేక్ అస్మతున్

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట,, ఫిబ్రవరి 22(బేతుతురంగా,నేటి శుభోదయం) : జగ్గయ్యపేట మండలం,ముక్త్యాల గ్రామ పంచాయతీ సర్పంచ్ షేక్ అస్మతున్ తన భర్త షేక్ ఉమ్మర్ కు వైయస్ఆర్ సిపి గ్రామ నాయకుల నుండి ప్రాణహాని ఉంది అన్న సర్పంచ్. గత రెండు రోజులు క్రితం జరిగిన వైకాపా పార్టీకి చెందిన షేక్ నాగులు మీరా వారి అనుచరులు పుట్టిన రోజు పేరుతో తెలుగుదేశం పార్టీ నాయకులను కవ్వింపు చర్యలకు పాల్పడి తన భర్త పై దాడి చేసారని, ఈ రోజు వైయస్ఆర్ సిపి పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడిన విషయం పై తీవ్రస్థాయిలో ఆమె ధ్వజమెత్తారు. వైకాపా నాయకులు గ్రామంలో అవినీతి జరిగిందంటూ ఆరోపణలు చేయడం




మానుకోవాలని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్,ఎంపి కేశినేని చిన్ని, కెడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గార్లు కూటమి పాలనలో మంచి పాలనని అందిస్తున్నారని, వైకాపా పార్టీ నాయకులు మా పై బురద జల్లే మాటలు మానుకోవాలని,ఆనాడు వైసిపి పాలనలో కనబడని అవినీతి, ఈనాడు కూటమి ప్రభుత్వం రాగానే మా పాలన పై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని అభివృద్ధి దిశగా వెళ్తున్న మమ్మల్ని ఇబ్బందులు పెట్టడం సరికాదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు మొగల్ నాగులు మీరా, పులుసు ప్రియాంక,కంటు గోపి,కె శ్రీను, తెలుగు దేశం పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# చిన్నశేష వాహనంపై భక్తులకు
## దర్శనమిచ్చిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి



పులిచెర్ల, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం మంగళంపేట శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చిన్న శేష వాహనంపై భక్తులకు స్వామి వారు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి స్వామి వారు చిన్న శేషవానంపై పురవీధుల్లో. ఓం నమో వెంకటేశాయ..! గోవిందా!! గోవిందా!! భక్తుల నామస్మరణ నడుమ పురవీధుల్లో విహరించారు. వేద పండితులు శ్రీనివాస ఆచార్యులు, ప్రధాన అర్చకులు శేషాద్రి ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు వాహన సేవలో పాల్గొని స్వామివారిని కనులారా తిలకించారు.



# మచిలీపట్నంలో జిల్లా
## టీడీపీ నూతన కార్యాలయానికి శంకుస్థాపన

-గన్నవరం ఎమ్మెల్యే, విప్ యార్లగడ్డ వెంకట్రావ్
-శాసనమండలిలో వైస్సార్సీపీ తీరుపై ఎమ్మెల్యే యార్లగడ్డ ఆగ్రహం
-శ్రీవారి ఫోటోలను రాజకీయాలకు వాడటం పై మండిపాటు
-ఒంగోలు జాతి గోవుల సంరక్షణకు ప్రభుత్వం ముందుకు రావాలి





మచిలీపట్నం, ఫిబ్రవరి 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో నూతన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, జిల్లా టీడీపీ అధ్యక్షులు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



వెంకట్రావు, ఎమ్మెల్యే లు కాగిత కృష్ణ ప్రసాద్, బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం కోసం నిర్మిస్తున్న కార్యాలయానికి తన వంతు సహకారంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. భూమి పూజ అనంతరం మచిలీపట్నం జిల్లా టీడీపీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ శాసనమండలి సమావేశాల్లో వైస్సార్సీపీ సభ్యుల ప్రవర్తన అత్యంత అమానుషంగా ఉందని మండిపడ్డారు. పవిత్రమైన వేంకటేశ్వర స్వామి ఫోటోలను రాజకీయ నిరసనలకు వాడుకోవడం, సభలోకి తీసుకురావడం హిందూ ధర్మంపై దాడి చేయడమేనని ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతోనే ఎమ్మెల్సీలు ఇటువంటి వికృత చేష్టలకు పాల్పడ్డారని, ఇది కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీని అపవిత్రం చేయడమే కాకుండా, లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడి మహా అపరాధానికి పాల్పడ్డారని విమర్శించారు. గత ఐదేళ్లలో ఒంగోలు జాతి పశువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం వేల సంఖ్యలో మాత్రమే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ స్వయంగా గోశాలలను అభివృద్ధి చేసి, దేశవాళీ ఆవుల ద్వారా నెయ్యిని సేకరిస్తే భవిష్యత్తులో బయట వ్యక్తులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదని సూచించారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, అంతరించిపోతున్న ఒంగోలు జాతి గోవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దైవభక్తి, పాపభీతి లేని వైస్సార్సీపీ నాయకులు తక్షణమే శ్రీవారికి క్షమాపణ చెప్పాలని యార్లగడ్డ వెంకట్రావు డిమాండ్ చేశారు.


# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పులిచెర్ల, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మంగళంపేట శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషాద్రి ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పులిచెర్ల ఎంపిపి సురేంద్రనాథ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు నాదముని రెడ్డి,నాగరాజ ప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి, గోవిందరెడ్డి, నిరంజన్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం జిల్లా
## కోఆర్డినేటర్ కమిటీ సభ్యునిగా
## కోడి తాతారావు ( కిషోర్ ) ఎన్నిక...

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా సమాచార హక్కు చట్టం పర్యవేక్షణ కమిటీ చైర్మన్ గా కోడి తాతారావు (కిషోర్) నియామాకమైయ్యారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ని ఏర్పాటు చేస్తారు. రాజానగరం మండలం కానవరం గ్రామానికి చెందిన కోడి తాతారావు( కిషోర్) ను జిల్లా కోఆర్డినేట్ కమిటీ సభ్యునిగా నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నియామక పత్రం కిషోర్ కి అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ ను నియోజకవర్గానికి చెందిన ప్రజా



Ref. No:M4/527452/2026
Date:17-02-2026

Collector's Office,
East Godavari Distict,
Rajamahendravaram.

**Proceedings of the Collector and District Magistrate, East Godavari District, Rajamahendravaram.**
**Present: Smt. Kirthi Chekuri, I.A.S.,**
-oOo-

Sub:- RTI Act, 2005 – East Godavari District – Constitution of District Level Coordination Committee (DLCC) – Nomination of RTI Activists for the year 2026–2027 – Orders – Issued.

Read:- 1.G.O.Ms.No. 253, General Administration (Coordination, GPM & AR) Dept. Dt: 12.01.2007.
2. G.O.Rt.No.1185, G.A., (GPM&AR), Dept., Dt: 12.03.2013.
3. Applications received from the individuals concerned.
4.C.No.1646/SB-VR/EG-RJY/2025, Dt: 28.12.2025 of the Superintendent of Police, East Godavari District, Rajamahendravaram
-oOo-

ORDER:

In the reference 1st read above, Government have designated the District Collector as the Coordinating Officer and the District Revenue Officer as the Nodal Officer in each District for effective implementation of the Right to Information Act, 2005.

Further, in the reference 2nd read above, Government have ordered for constitution of a District Level Coordination Committee (DLCC) in each District for effective monitoring and implementation of the RTI Act, 2005, consisting of the District Collector as Coordinating Officer, the District Revenue Officer as Nodal Officer, and two RTI Activists to be nominated on rotation basis for a period of one year.

In pursuance of the above Government Orders, applications were received from interested RTI activists seeking nomination to the DLCC. The credentials of the applicants were examined and their character and antecedents were verified through the Superintendent of Police, East Godavari District. The verification reports reveal that no adverse material is pending against the applicants selected for nomination.

After careful consideration of the applications received, supporting documents furnished, police verification reports, and overall suitability of the candidates, the District Collector & District Magistrate, East Godavari District, hereby nominates the following two individuals as RTI Activists to the District Level Coordination Committee for a period of one year from the date of issue of this order:

1. Sri Pentagatla Manikumar, S/o Seetharamayya, R/o Rajanagaram Mandal.
2. Sri Kodi Tata Rao, S/o Veerraju, R/o Rajanagaram Mandal.



ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు, మిత్రులు అభినందించారు.

# హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరాం రాజగోపాల్

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22 ( బేతురంగా, నేటి శుభోదయం ): జగ్గయ్యపేట పట్టణం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో హ్యాపీ సండే కార్యక్రమం, హ్యాపీ సండే ప్రతి రెండో శనివారం నాలుగో శనివారం నిర్వహించబడుతుందని పట్టణ మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు అనంతరం హ్యాపీ సండే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీరాశీ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు




ప్రతి ఒక్కరి ఆనందం వినోదంతో పాటు ఆరోగ్యకరమైన జీవిత శైలిని ప్రోత్సహించేందుకు హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించబడుతుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాశీ రాజగోపాల్ తాతయ్య పిలుపునిచ్చారు

# సాహిత్య చరిత్రలోనే కళారత్న మన్నె అపూర్వ సృష్టి

### -సాహితీ వేత్త డాక్టర్ కొడాలి సోమసుందరరావు

గుడివాడ, ఫిబ్రవరి 22 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ) సాహిత్య చరిత్రలోనే కళారత్న మన్నె అపూర్వ సృష్టి జీవనవేదం, ఆధ్యాత్మికం నుండి విప్లవమువైపు జ్ఞానవారధి నిర్మించే దార్శనికపత్రముగా మలచబడిన 'జీవనవేదం' అనే జీవ కావ్యము మన తెలుగు సాహిత్యచరిత్రలోనే ఒక యుగసంధి కృతిగా నిలిచిపోయి, రచయిత మన్నెని మహా కవుల సరసన శాశ్వతముగా నిలబెడుతుందని సాహితీవేత్త డాక్టర్ కొడాలి సోమసుందరావు అన్నారు. ఆదివారం గుడివాడ ఆర్యవైశ్య కళ్యాణమండపంలో శ్రీ ప్రభాకరనాట్యమండలి ఆధ్వర్యంలో మట్టా రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాట్యకళాధురీణ యార్లగడ్డ సత్యనారాయణ ప్రముఖ సాహితీవేత్త, చరిత్ర పరిశోధ కుడు, రంగస్థల నటప్రయోక్త హంస పురస్కారగ్రహీత కళారత్న మన్నె శ్రీనివాసరావు రచించిన 'జీవనవేదము' అనే కావ్యాన్ని ఆవిష్కరించారు. యార్లగడ్డ సత్యనారాయణ మాట్లాడుతూ మానవుడు అన్వేషణతో ఆధ్యాత్మిక జ్ఞాన మును, ప్రకృతి విజ్ఞానమును పొంది తద్వారా తాను వికాసము చెంది సమాజప్రగతికి ఎలా దోహదపడాలో దిశానిర్దేశము చేసే వెలుగుదివ్వె మన్నె రచించిన జీవనవేదము కావ్యము అన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవి, విద్యా ప్రదాత మంతెన వెంకట శివరామరాజు మాట్లాడుతూ కర్మచక్ర బంధితమైన సృష్టిని, కార్యకారణచక్రబంధిత



ప్రకృతిని మానవుడు ఎలా అవగాహన చేసుకుని, ఆ రెండింటి సమన్వయముతో సమాజవికాసానికి ఎలా కృషి చేయాలో ప్రబోధించే త్రిపుట సమన్వయ దార్శనిక కావ్యముగా జీవనవేదమును అందించిన మన్నె సాహిత్యచరిత్రలో కొత్త ఒరవడికి బాటలు వేశారు అన్నారు. సభాధ్యక్షులు మట్టా రాజా మాట్లాడుతూ ఆధ్యాత్మికము, ప్రాకృతికము, సామాజికము అనే మూడు వేర్వేరు ధృవాలను ఒకే కావ్యధర్మము క్రిందకు తీసుకురావడములో రచయిత మన్నె శ్రీనివాస్ చూపిన సమన్వయం సాహితీచరిత్రలోనే మున్నెన్నడూ లేదని అన్నారు. మరో ముఖ్య అతిథి సంఘసేవకులు వంకాయలపాటి హరిబాబు మాట్లాడుతూ మన్నె సాహిత్యకళారంగాలకు చేస్తున్న సేవలు ఆదర్శవంతమని, ఆయన సాహిత్యరంగాన నేటిదాక భిన్న ప్రక్రియలలో చరిత్రలో శాశ్వతముగా నిలిచే 80పైబడి రచనలు చేశారని, దేశవ్యాప్తంగా నటప్రయోక్తగా 1200 ప్రదర్శనలు ఇచ్చిన ప్రతిబామూర్తియని కొనియాడారు. ఈ సభకు విశిష్ట అతిథిగా విచ్చేసిన కవి, వక్త పులుగు చిన వీరరాఘవులు మాట్లాడుతూ మన్నె బహుముఖ ప్రజ్ఞా శాలియని, ఆయన రచనలలో శబ్దశబలత, అర్థ ప్రబలత ఒకదానితో ఒకటిపోటీ పడుతూ తెలుగుభాష ఓజస్సును పట్టి చూపుతుంటాయని, ఆయా ప్రక్రియలలో పాఠ్యగ్రంథాలుగా నిలిచే ప్రామాణిక రచనలు అందించుతూ సాహిత్య కళారంగా లలో కృషి చేస్తున్న అద్వితీయ బహుముఖ ప్రతిభామూర్తి అని అన్నారు. ఈ ఆవిష్కరణ సభలో ఇంకా రంగస్థల ఆకాశవాణి నటులు అమరనేని హరిబాబు, కళాతపస్వి పోలూరు సుబ్బారావు, తెలుగుదేశం పట్టణ మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి గ్రంథకర్త ప్రతిభాపాటవాలను కొనియాడుతూ ప్రసంగిం చారు. పట్టణంలోని సాహితీ ప్రముఖులు, రంగస్థల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ ప్రభాకర నాట్యమండలి ఆధ్వ ర్యంలో గ్రంథకర్త మన్నెను ఘనముగా సత్కరించారు. అనంతరం గ్రంథకర్త మన్నె తనకు జరిగిన సత్కారానికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రంథరచన నేపథ్యాన్ని వివరించారు. ఈ సభకు ప్రముఖ వ్యాఖ్యాత, కవి వంగా శ్రీనివాస్ స్వాగతవచనాలు పలుకగా, గోగులమ్మ ప్రార్థనాగీతాన్ని ఆలపించగా, కవి, నటులు నరహరిశెట్టి ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

# శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

నేటి శుభోదయ డోన్/ నియోజకవర్గ ప్రతినిధి : డోన్ పట్టణ పరిధిలోని కోట్లవారి పల్లెలో ఉన్న శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర కార్యక్రమాలకు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ప్రతిష్ఠా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని దేవి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ప్రజల ఆధ్యాత్మిక ఐక్యతకు ఈ ఆలయం కేంద్రబిందువుగా నిలవాలని ఆకాంక్షించారు.



# ముక్త్యాల గ్రామం పంచాయతీలో భారీ కుంభకోణం

### - అవినీతి వెలికి తీస్తే తప్పుడు కేసుల - తన్నీరు నాగేశ్వరరావు
### -రూ.2.90 -/- (రెండు కోట్ల తొంభై లక్షలు) పైగా నిధులు దుర్వినియోగశీ
### -అవినీతి పై నిరంతరం పోరాటం చేస్తున్న వైసిపి పార్టీ సానుభూతి పరుల పై అక్రమ కేసులు పెట్టడం దారుణం

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22 (బేతురంగా, నేటి శుభోదయ) : జగ్గయ్యపేట మండలం, ముక్త్యాల పంచాయతీలో అవినీతి జరిగిందని ఫిర్యాదు చేసిన వైఎస్ఆర్సిపి యువకులపై తెలుగు దేశం పార్టీ గ్రామ సర్పంచ్, భర్త ఉమర్ మరియు వారి అనుచరులు అక్రమంగా దాడులు చేసి కేసులు పెట్టడం అనేది హేమమైన చర్య అని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మీడియా ద్వారా ప్రశ్నించారు ముక్త్యాల గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్లు వేయమని పలుమార్లు సర్పంచ్ ని వేడుకొన్నగా రోడ్లు వేయడానికి నిధులు లేవు అని చెప్పి బుకాయిస్తున్నారు గ్రామానికి ఇంత ఆదాయము ఉన్న ఎందుకు రోడ్లు వేయడానికి నిధులు లేవు అని చెప్పి గ్రామ పంచాయతీ పై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు ఫిర్యాదుతో అధికారులు స్పందించి గ్రామ పంచాయతీపై సమగ్ర చర్చలు చేసి పంచాయతీలో రెండు కోట్ల 90 లక్షలు పైగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నిధులు దుర్వినియోగం చేశారని తెల్చారు అందుకు గాను అధికారులు ఎంపీడీవో గారు సర్పంచ్ కి పంచాయతీ కార్యదర్శి నోటీసులు అందజేశారు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం సానుభూతిపరున్ని పుట్టినరోజు వేడుకల్లో ఉ ఒడగా తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అస్మాత్ భర్త ఉమ్మర్ మరియు అనుచరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం నాయకులు, కార్యకర్తలు మహిళలపై మూకుమ్మడి దాడి చేయడం దారుణం గ్రామాల్లో కూటమి అవినీతి పై పోరాడుతున్న వారిని టార్గెట్ చేస్తున్న టిడిపి నేతలు కక్ష పూరితంగా అక్రమ కేసుల్లో ఇరికిస్తున్న టిడిపి నేతలు అధికారపార్టీ నేతలకు కొమ్ము కాస్తున్న పోలీసులు వైసిపి కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించడం పై తన్నీరు నాగేశ్వరరావు మండిపడ్డారు జగ్గయ్యపేట మండలం ముక్త్యాలలో వైసిపి కార్యకర్తలు, సానుభూతి పరుల పై పోలీసులు అక్రమ కేసులు పెట్టారు ముస్లిం మత పెద్ద




జన్మదిన వేడుకల్లో జరిగిన ఘర్షణలో వైసిపి కార్యకర్తలను అన్యాయంగా అరెస్ట్ చేశారు అధికారపార్టీ మెప్పుకోసం అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారు గత ఆరునెలల నుంచి గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి పై వైసిపి నాయకులు అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారు అవినీతి పై నిరంతరం పోరాటం చేస్తున్న వైసిపి పార్టీ సానుభూతి పరుల పై అక్రమ కేసులు పెట్టడం దారుణంప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ అవినీతి జరిగినా వైసిపి పోరాటానికి సిద్ధంగా ఉంటుంది వారితో పాటుగా పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజున్నిసా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, రామచంద్రుని పేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ, నాయకులు లాహోరి బద్దు నాయక్, మన్నే అప్పారావు, ఓర్స్ రాజు, గడ్డం రామకృష్ణ, గుడి కందుల సత్యనారాయణ, షేక్ వలీ, తదితరులు పాల్గొన్నారు

# 'అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ.. రాష్ట్రంలోనే రాజానగరం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడం నా ప్రధాన అజెండా..'

### - జనసేన పార్టీ, జనసైనికుల అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం..
### - నియోజకవర్గ జనసైనికులు ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); ' ఆంధ్రప్రదేశ్లో కూటమి పాలన సారధ్యంలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ సుపరిపాలిన కొనసాగిస్తుందని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రికార్డు స్థాయి అభివృద్ధిని సాధిస్తున్నామన్నారు. ఆదివారం సాయంత్రం రాజానగరం నియోజకవర్గ జనసైనికులు ఆత్మీయ సమావేశం భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ.. రాష్ట్రంలోనే రాజానగరం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడం నా ప్రధాన అజెండా..' అన్నారు. మార్చి 14 జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవం, క్రియాశీలక సభ్యత్వ నమోదు, గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీల నిర్మాణం దిశా నిర్దేశం చేశారు. అలాగే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి, సంక్షేమంతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన పార్టీకి మరింత బలం చేకూర్చేలా ముఖ్యమైన పలు నిర్ణయాలు అనేక విషయాలపై పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే బలరామకృష్ణ అవగాహన కలిపించారు. రాజానగరం మాధవి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా కమిటి కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు కిమిడి శ్రీరామ్, మేడిశెట్టి శివరాం, అడ్డాల శివ సూర్య చక్రవర్తి, అడ్డాల శ్రీనివాస్, ఏసు పాదం, కందికట్ల అరుణకుమారి, తదితర నాయకులు, 83గ్రామాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, విర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు

## -అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి
## -ఫిబ్రవరి 23 నుంచి 85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు ప్రారంభం
## -హాజరుకానున్న 81వేల మంది విద్యార్థులు



విశాఖపట్టణం.ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) :ఫిబ్రవరి,మార్చి నెలల్లో వేర్వేరు తేదీల్లో జరగనున్న ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని,ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఆదేశించారు. శుక్రవారం ఉదయం తన ఛాంబర్ లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు.ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటిండెంట్,సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పరీక్షా పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని,తాగునీరు అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా, హైస్పీడ్ నెట్ సదుపాయం ఉండాలని ఆదేశించారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా అదనపు బస్సులను నడపాలని ఆర్టిసి అధికారులకు సూచించారు.అన్ని కేంద్రాల వద్దా తాగునీటి సదుపాయం కల్పించాలని,పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు.ముందుగా ఆయా పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ, ఇతర సంబంధిత అధికారులు పరిశీలించాలని,అన్ని వసతులూ ఉన్నాయో లేదో చూసుకోవాలని చెప్పారు.''85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు..హాజరుకానున్న 81 వేల మంది''ఫిబ్రవరి 23వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు 81,001 మంది హాజరవుతున్నారని,85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు జరగనున్నాయని ఆర్.ఐ.ఓ.మురలీధరన్ సమావేశంలో వివరించారు.ఇంటర్ తొలి ఏడాదిలో 40,165 మంది, ద్వితీయ ఏడాదిలో 40,836 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్ గ్రూపుల వారికి ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా జరిగాయని, సాధారణ గ్రూపుల విద్యార్థులకు ఫిబ్రవరి 01 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్స్ జరిగాయన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు జరగనున్నాయని వెల్లడించారు. ప్రథమ, ద్వితీయ ఇంటర్ వాళ్లకు రోజు తప్పించి రోజు ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు.ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జనవరి 21న ఉదయం 10.00 నుంచి 1.00 వరకు జరుగుతుందని స్పష్టం చేశారు.ఎన్విర్నామెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 23న ఉదయం 10.00 నుంచి 1.00 గంట వరకు ఉంటుందని పేర్కొన్నారు.సమావేశంలో ఆర్.ఐ.వో.తో పాటు,డీవీఈవో, విద్యాశాఖ,వైద్యారోగ్య,ఆర్టీసీ, విద్యుత్,పోలీస్,రెవెన్యూ,పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిసాయి

## -శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేటఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) :శ్రీశైల దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసాయని శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల్లి మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తేదీ నుండి 18 వ తేదీ వరకు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయినాయని దీనికి సహకరించిన అధికారులకు, పోలీసు సిబ్బందికి, జిల్లా రెవెన్యూ యంత్రాంగానికి, ఇతర వివిధ శాఖల్లో పనిచేసిన వారందరికీ ముఖ్యంగా మీడియా మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ సంవత్సరం ఎనిమిదో తారీకు నుండి 18 వ తారీకు వరకు ఆరు లక్షల 96, 996 మంది స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగిందని, కైలాస ద్వారా గుండా నడుచుకుంటూ వచ్చిన భక్తులు ఒక లక్ష 99 వేల 329 మంది రావడం జరిగిందని, శివదీక్ష ఇరుముడి దారణ చేసి వచ్చిన శివ స్వాములు 1,12, 337 మంది, స్వామివారిని ఉచిత స్పర్శ దర్శనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఆలయ ఆధ్వర్యంలో నడిచే అన్న ప్రసాదం కౌంటర్ ద్వారా లక్ష 66,473 మంది స్వామివారి ప్రసాదం స్వీకరించడం జరిగిందని, శ్రీశైలంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే శ్రీశైలం లడ్డు ప్రసాదం ఈ సంవత్సరం 36 లక్షలు భక్తులకు విక్రయించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆదేశాల మేరకు చివరి నాలుగు రోజులు 50 గ్రాములు లడ్డును 4 లక్షల మంది భక్తులకు ఉచితంగా అందజేయడం జరిగిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక రకాల వసతులు కల్పిస్తూ శ్రీశైలంలో అన్ని వీధులు కూడా శివనామస్మరణతో మారుమోగి అన్ని రకాల స్వామివారి సేవలు కైంకర్యాలు సాయంత్రం పూట జరిగే ఉత్సవాలు అన్నిటిల్లో కూడా లక్షలాదిమంది భక్తులు పాల్గొన్నారన్నారు. బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసింది మీరు కాదా?

## -జ్వాలా శ్రీకాంత్ కు సూటి ప్రశ్న -బ్రాహ్మణ సంఘ నాయకులు ప్రసాదరావు



కమలాపురం ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : బ్రాహ్మణ కార్పొరేషన్ పని తీరు పై విమర్శలు చేసిన జ్వాలా శ్రీకాంత్ కు కార్పొరేషన్ ఎవరి హయాంలో నిర్వీర్యం అయ్యిందో తెలియదా అని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పీవీయెస్ వి ప్రసాదరావు ప్రశ్నించారు.వేంపల్లి లో విలేకర్ల తో మాట్లాడుతూ ఇటీవల కార్పొరేషన్ పని తీరు పై కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం దొంగే దొంగ దొంగ అని అరచి నట్లు ఉందని ఏద్దేవా చేశారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం 2014లో దేశం లోనే మొదటి సారిగా బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి చంద్రబాబు నాయుడు అని 2015-18 మధ్య తెలుగు దేశం హయాంలో కార్పొరేషన్ లో మీరు కూడ పదవులు వెలగ పెట్టారని గుర్తు చేసారు. 2019లో వైసీపీ లో తమరు చేరిన తర్వాత కార్పొరేషన్ ఏ విధంగా నిర్వీర్యం అయ్యిందో తమరికే తెలుసునని కార్పొరేషన్ ను బీసీ కార్పొరేషన్ కిందికి తెచ్చినప్పుడు తమరి గొంతు ఎందుకు మూగ పోయిందని విమర్శించారు. ఇప్పటికి అది బీసీ కార్పొరేషన్ నుండి బయటికి రాలేక ఉందని గుర్తు చేశారు. 2018-24మధ్య కార్పొరేషన్ ద్వారా ఒక్క బ్రాహ్మణుడికి లబ్ది కలిగించారా అని ప్రశ్నించారు. ఇప్పుడిప్పుడే కార్పొరేషన్ పూర్తి పాలకమండలి ఏర్పాటు అయ్యిందని క్రియా శీలకం గా పనులు ప్రారంభించే లోపలే తమరి విమర్శలు అర్థ రహితం అన్నారు. బ్రాహ్మణ జాతి కి ఉపయోగ పడే సూచనలు ఇస్తే స్వీకరిస్తారని నోరు వుంది కదా అని విమర్శించేతే ఘాటుగాస్పందించడానికి సిద్ధం గా ఉన్నామని హెచ్చరించారు.ఈ బడ్జెట్ లో బ్రాహ్మణ సంక్షేమానికి దాదాపు 400కోట్లు కేటాయించారని గుర్తు చేశారు.ఈ సంవత్సరం సబ్సిడీ రుణాలు కూడ మంజూరు చేయడానికి బడ్జెట్ లో 23కోట్లు కేటాయించారని గుర్తు చేశారు.

# రంజాన్ ఉపవాసాలు ప్రతి ముస్లిం పై విధిగా ఉన్నాయి

## - బాహ్య కోర్కెలు త్యజించి అల్లాహ్ ఆజ్ఞ శిరసావహించడం
## - పవిత్ర రంజాన్ సారాంశం



కడప ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) :ఇస్లాం మతం దైవ విశ్వాసం,నమాజ్,జకాత్ దానం,రంజాన్ ఉపవాసాలు,హజ్ యాత్ర లాంటి ఐదు స్తంభాలపై ఏర్పడింది. 1.అల్లాహ్(ఏకేశ్వరుడు) ని ఆరాధించడం,మహమ్మద్(స. అ. స) అల్లాహ్ ప్రవక్త అని విశ్వసించడం,సాక్ష్యం పలకడం.2 ప్రతి రోజు ఐదు పూటల నమాజు 3.జాకాత్ దానం 4. రంజాన్ ఉపవాసాలు 5.హజ్ యాత్ర అనే ఐదు మూల స్తంభాలపై ఇస్లాం మతం ఏర్పడింది. హిజ్రీ శకం రెండవ సంవత్సరంలో రంజాన్ ఉపవాసాలు విధిగా చేయబడ్డాయి. ఇస్లాం క్యాలెండర్ లోని తొమ్మిదవ నెల పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమయ్యింది.రంజాన్ మాసం రెండవ రోజు ప్రథమ శుక్రవారం కావడం తో పండితులు షాకిర్ హుస్సేన్ అష్రఫీ స్థానిక మద్దె ఖాన్ మసీదులో శుక్రవారం నమాజుకు ముందు రంజాన్ రోజా (ఉపవాసం) పై ఉపన్యాసం ఇచ్చారు. ఉపవాసాలు ప్రపంచంలోని అన్ని మతాల్లోనూ ప్రాదాన్యత కలిగి ఉన్నాయన్నారు. ఇస్లాం మతంలో రంజాన్ నెలలోని ఉపవాసాలు ప్రతి ముస్లిం ముస్లిం పై విధిగా ఉన్నాయన్నారు.ఇహలోకపు వాంక్షలతో పాటు శారీరక వాంక్షలను త్యజించి అల్లాహ్ ను ప్రసన్నం చేసుకోవడమే సారాంశం.ఉపవాస దీక్షను ఉపక్రమించడాన్ని సెహరి అంటారు. దీక్షను విరమించడాన్ని ఇఫ్తార్ అని అంటారు.ఈ సెహరి ఇఫ్తార్ ల మధ్య సమయం భారత దేశం లో 14 గంటల వరకు ఉంటుంది.ప్రపంచంలో ఎక్కువ నిడివి వుండే దేశం నార్వే అక్కడ ఉపవాస నిడివి సమయం 19 గంటలు ఉంటుంది.సెహరి ఉపవాసం వేకువ జామున సూర్యోదయానికి ముందు ఆహారాన్ని తీసుకోవడం. ఇఫ్తార్ సూర్యాస్తమయమైన వెంటనే ఉపవాసం విరమించదానికి అల్పాహారాన్ని తీసుకోవడాన్ని అంటారు.రంజాన్ మాసం లోని ఉపవాసాలు పాటించడం వలన ఆధ్యాత్మికంగా లెక్కలేనంత పుణ్యం లభిస్తుంది.భౌతికంగా శరీరానికి అవసరమైన ఆహారాన్ని,వాంక్షలను నియంత్రించే శక్తి పెరుగుతుంది.శరీరం ముందుకంటే ఆరోగ్యకరంగా చురుకుదనం కలిగి ఉంటుంది. అది కాక ఆకలితో అలమటించే వారి పరిస్థితి,బాధ గురించి తెలుస్తోంది.దీనివలన ఇతరుల బాధలు అర్థం చేసుకోవచ్చు.ఉదార స్వభావం మనిషిలో పెరుగుతుంది. ఈ ఉపవాస దీక్షను ఉపక్రమించాక సూర్యస్తమయం వరకు పచ్చి మంచినీరు తీసుకోరాదు.కనీసం ఉమ్మిని కూడ మింగరాదు. ఎటువంటి పరిస్థితిలోను ఏ రకమైన పదార్థం తీసుకోరాదు.అంత కఠోరంగా దీక్ష పాటించాలి.అసత్యం పాలుకరాదు,ఎవరితోనూ పొట్లాడకూడదు. దుర్భాష లాడకూడదు. మంచికార్యాలే చేయాలన్నారు. ఇలా పాటించడం వలన ఇహలోకంలో ప్రశాంత జీవితం,పరలోకంలో స్వర్గం ప్రాప్తిస్తుందని,అల్లాహ్ ను ఈ ఉపవాస దీక్షల ద్వారా ప్రసన్నం చేసుకోవచ్చని తన ఉపన్యాసంలో పేర్కొన్నారు.

# జన సైనికుని నూతన గృహప్రవేశ కార్యక్రమంలో యల్లటూరు శ్రీనివాస రాజు





రాజంపేట/నందలూరు. ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, నందలూరు మండలం, కొత్త తిమ్మరాజు పల్లె గ్రామానికి చెందిన జనసైనికుడు యామన వెంకటేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమంలో పాల్గొని వెంకటేష్ దంపతులను ఆశీర్వదించారు. యల్లటూరు శ్రీనివాస రాజు కి ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా బాణసంచా కాల్చుతూ పూలతో ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు రాజంపేట ఏఎంసీ డైరెక్టర్ భారతాల ప్రశాంత్,జన సైనికులు మిరియం నాని, యమన మల్లికార్జున, చుక్క గంగాధర్, చుక్క శ్రీనివాసులు, చుక్క హరిబాబు, చుక్క వెంకటయ్య, చుక్క, నందు, తాళ్ల పెంచలయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ మూడు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం

## - విద్యుత్ డిఈఈ కుళాయప్ప, విద్యుత్ ఏఈఈ రవిశంకర్



బ్రహ్మంగారి మఠం,ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) :మండల పరిధిలోని వ్యవసాయ రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించడంలో భాగంగా నేడు 3 వ శనివారం మూడు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ డిఈఈ కుళాయప్ప, మఠం విద్యుత్ ఏఈఈ రవిశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. మల్లెపల్లె సబ్ స్టేషన్, బ్రహ్మంగారి మఠం సబ్ స్టేషన్, చౌదరివారిపల్లె సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులతో పాటు వివిధ శాఖల విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని వారు పేర్కొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్లో6 తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) :ఏపీ మోడల్ స్కూల్లో 2026 27 విద్యాసంస్థలకు సంబంధించిన ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈనెల 23 నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్. వారాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు సందర్భంగా ఈనెల 23 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చన్నారు ఆన్లైన్ కు విద్యార్థి చదువుతున్న స్టడీ సర్టిఫికెట్ అమ్మ నాన్న విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్లు ఆన్లైన్ లో పొందుపరచాలన్నారు ఎస్సీ ఎస్టీలకు 125 రూపాయలు బీసీ ఓసీలకు 200 రూపాయలు ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు ఏప్రిల్ 12వ తేదీన ఆదివారం ఏపీ మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు పూర్తి చేసిన దరఖాస్తులను ఏపీ మోడల్ స్కూల్ లో అప్పగించాలన్నారు వివరాలు కోసం 77 806 24 220 నెంబర్ ని సంప్రదించమన్నారు.

# కలెక్టరేట్ "ఓ " బ్లాకు నందు స్వచ్ఛదివస్ లో సమాచార పౌర సంబంధాల శాఖ

### - పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం
### - సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి పద్మజ
### - పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత
### -సూపరింటెండెంట్ సరస్వతి బాయ్





కడప, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా.. కలెక్టరేట్ ప్రాంగణంలో అన్ని శాఖల అధికారులు వారివారి బ్లాకుల వద్ద క్లినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శనివారం ఉదయం "ఓ" బ్లాకు లోపల, చుట్టూ.. పరిసరాలన్నింటిని ఆయా శాఖల అధికారులు సమాచార పౌర సంబంధాల శాఖ, ఆర్జేడీ కార్యాలయ సిబ్బంది, వారివారి కార్యాలయాల పరిసరాలలో స్వచ్ఛందంగా పార, పలుగు పట్టి పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి పద్మజ మాట్లాడుతూ.. పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిసరాలు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఆర్జెడి కార్యాలయం సూపరింటెండెంట్ సరస్వతి బాయ్ మాట్లాడుతూ.. పరిసర శుభ్రం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్య సమస్యలు రావని అన్నారు.సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగస్తులు అందరూ పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు.దీంతో బ్లాకు చుట్టూ పరిసరాలన్నీ పరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో.. సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి పద్మజ, ఆఫీస్ సిబ్బంది ఆర్జేడీ కార్యాలయ ఆఫీస్ సుభార్డినేట్ లు సుధా, వెంకటసుబ్బయ్య, డ్రైవర్ భాస్కర్, రికార్డ్ అసిస్టెంట్ నాగరాజు, టైపిస్ట్ హేమంత్, జూనియర్ అసిస్టెంట్ అభిషేక్, పిఆర్వోలు, ఇంజనీరింగ్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టిఎస్ఆర్టిసి


### -బిసి ఎంప్లాయిస్ వెల్ ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్ష పదవి





హైదరాబాద్, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : టిఎస్ ఆర్టిసి బిసి ఎంప్లాయిస్ వెల్ ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్ నెంబర్ 330/2016) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా వ్యవహరించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పున్న హరికిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆర్టీసీలో సుమారు 20 వేల మంది బిసి ఉద్యోగులు పనిచేస్తుండగా, మెజారిటీగా ఉన్న ఈ వర్గం ఉద్యోగులపై సమస్యల ప్రభావం అధికంగా పడుతోందని నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ జీవోలు ఉన్నప్పటికీ సంఘానికి గ్రీవెన్స్ మీటింగ్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన మద్దతు అవసరమని కోరారు. ఈ అభ్యర్థనకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందిస్తూ ఆర్టీసీ కార్మికులు, ముఖ్యంగా బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇదే సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా సంపత్ ముదిరాజ్ (రాణిగంజ్ డిపో)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో రాష్ట్ర, జోనల్, రీజనల్, డిపో స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న హరికిషన్ తెలిపారు. అలాగే విసి, ఎండీ ను కలిసి ఆర్టిసి కార్మికులు, బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ చైర్మన్ గుండ్ల ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు రాములు గౌడ్, రామేశ్వరం, పాండు యాదవ్, ఆంజనేయులు, నగేష్, పాండు తదితరులు పాల్గొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని సన్మానించారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన





కడప ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఆదేశాలు, జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వుల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు జరిగాయి.పోలీస్ అధికారులు మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు.మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు.ఓవర్‌స్పీడ్, ఓవర్‌లోడ్ వద్దు వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు కోరారు.



# రంజాన్ వేళ పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### -కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం

సైబరాబాద్,ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్న ట్లు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముస్లిం మత పెద్దలు, వివిధ మసీదుల కమిటీ ప్రతినిధులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసంలో నమాజ్‌కు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. పండుగను సోదరభావంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అపోహలు లేదా వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మత పెద్దలు కూడా పోలీసులతో సమన్వయం పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని కోరారు. ఈసమావేశంలో మసీదు కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# మా ఇళ్లు కూల్చి గాంధీ విగ్రహం నిర్మిస్తారా


### - ఇది అహింస కోసం పాటు పడిన గాంధీ ఆత్మ క్షోభిస్తుంది



హైదారాబాద్, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : మూసీ నది సుందరీకరణ లో భాగంగా మూసి నది వద్దున ఈసీ, మూసీ నదుల సంగమ ప్రాంతంలో గాంధీ విగ్రహం నిర్మాణం కోసం భూసేకరణకు సంబంధించిన ప్రక్రియ రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రాజెక్టు కోసం మొదట 42 ఎకరాల భూమి సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకటరెడ్డి తెలిపారు. హైదర్‌గూడ, బండ్లగూడ, ఉప్పరపల్లి రెవెన్యూ గ్రామాల్లో భూసేకరణ నోటిఫికేషన్ అమల్లోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. నోటిఫికేషన్ పరిధిలో మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు చెందిన 6 ఎకరాల 34 గుంటల విస్తీర్ణం ఉన్న భూమి కూడా ఉందని సమాచారం. ఈ కాంప్లెక్స్‌లో ఏ, బి బ్లాకుల్లో సుమారు 410 ఫ్లాట్ల కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో తమ ఇళ్లు ప్రమాదంలో పడుతున్నాయంటూ అపార్ట్‌మెంట్ నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు రుణాలు తీసుకుని ఇళ్లు కొనుగోలు చేశామని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా భూసేకరణ చేపట్టడం అన్యాయమని వారు పేర్కొంటున్నారు. ప్రాజెక్టు వ్యయంపై కూడా వివాదం నెలకొంది. మూసీ ప్రాజెక్టు భాగంగా గాంధీ విగ్రహ నిర్మాణానికి సుమారు రూ. 5,000 కోట్ల వ్యయం అంచనా వేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత ఉందని ప్రభుత్వం చెబుతున్న సమయంలో ఇంత భారీ వ్యయం అవసరమా అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇక భూసేకరణపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో బండ్లగూడ జాగిర్ వార్డ్ కార్యాలయంలో జరగాల్సిన భూసేకరణ సమావేశాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది.

# మహిళలకు ఫ్రీ బస్ ప్రయాణం

### -మహాలక్ష్మి స్మార్ట్ కార్డులతో కొత్త విధానం



హైదరాబాద్, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయం) : తెలంగాణలో మహిళలకు అమలులో ఉన్న ఉచిత బస్ ప్రయాణానికి మరింత పారదర్శకత, సౌలభ్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టిసి) బస్సులలో ప్రయాణించే మహిళలకు త్వరలో 'మహాలక్ష్మి' స్మార్ట్ కార్డులు జారీ చేయనున్నారు. పౌరసరఫరాల శాఖ డేటాను ప్రామాణికంగా తీసుకుని తొలి దశలో తెల్ల రేషన్ కార్డులు కలిగిన సుమారు 5 లక్షల మంది మహిళలకు ఈ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. జూన్ 2వ తేదీ నుంచి ఈ విధానం పూర్తి స్థాయిలో అమలులోకి రానుందని సమాచారం. కార్డు ఎలా పొందాలి? బస్‌పాస్ కేంద్రాలు లేదా మీ-సేవా సెంటర్ లలో రూ. 50 చెల్లించి స్మార్ట్ కార్డు పొందవచ్చు. కార్డు లేని వారు ఆధార్ కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చు. స్మార్ట్ కార్డు ద్వారా ప్రయాణ వివరాలు నమోదు అవుతాయి. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఒక ముఖ్యమైనది. 'మహాలక్ష్మి' స్మార్ట్ కార్డు ప్రవేశపెట్టడం ద్వారా ప్రయాణికుల అసలు సంఖ్య, వినియోగం, ఖర్చులపై స్పష్టమైన డేటా అందుబాటు లోకి రానుంది. దీని వల్ల అక్రమ వినియోగం తగ్గే అవకాశ ముంది. అయితే, రూ. 50 చెల్లించి కార్డు తీసుకోవాల్సి రావడంపై కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశముంది. ముఖ్యంగా పేద మహిళలకు ఇది కూడా భారం కావచ్చని భావిస్తున్నారు. అదే సమయంలో, కార్డు విధానం వల్ల భవిష్యత్తులో పూర్తిగా డిజిటల్ ధృవీకరణ వ్యవస్థకు మార్గం సుగమం కానుంది. మొత్తంగా చూస్తే, మహిళల ఉచిత ప్రయాణాన్ని సక్రమంగా అమలు చేయడమే ఈ కొత్త విధానం లక్ష్యంగా కనిపిస్తోంది. ప్రభుత్వం అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశముంది.

# మార్చి 9న టీటీడీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## -ఏర్పాట్లపై జేఈవో డా. ఎ. శరత్ సమీక్ష



తిరుపతి ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ): టీటీడీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరినీ కలుపుకుంటూ మార్చి 9వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు టీటీడీ జేఈవో (విద్య ఓ ఆరోగ్యం) డా. ఎ. శరత్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం టీటీడీ పరిపాలన భవనంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.వేడుకల నిర్వహణ కోసం ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్, స్పీకర్స్, పర్చేజ్, కల్చరల్, ఇన్విటేషన్ మరియు ఫుడ్ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ ఏడాది 'పద్మావతి అవార్డుల' సంఖ్యను పెంచాలని నిర్ణయించారు. నైపుణ్యం, ప్రతిభ ఆధారంగా అన్ని తరగతుల మహిళా ఉద్యోగుల నుండి అర్హులైన వారిని ఎంపిక చేయాలని సూచించారు.వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలను ఆహ్వానించి, వారి ద్వారా స్ఫూర్తిదాయక ఉపన్యాసాలు ఏర్పాటు చేయాలని కోరారు.వేడుకలను శ్రీ పద్మావతి అమ్మవారి వేద ఆశీర్వచనంతో ప్రారంభించి, "శ్రీ పద్మావతి వైభవం" నృత్య ప్రదర్శనతో ముగించాలని జేఈవో తెలిపారు.?ఈ సమావేశంలో సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనంద రాజు, మహిళా అధికారులు, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు టీటీడీ పరిపాలన భవనంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.వేడుకల నిర్వహణ కోసం ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్, స్పీకర్స్, పర్చేజ్, కల్చరల్, ఇన్విటేషన్ మరియు ఫుడ్ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ ఏడాది 'పద్మావతి అవార్డుల' సంఖ్యను పెంచాలని నిర్ణయించారు. నైపుణ్యం, ప్రతిభ ఆధారంగా అన్ని తరగతుల మహిళా ఉద్యోగుల నుండి అర్హులైన వారిని ఎంపిక చేయాలని సూచించారు.వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలను ఆహ్వానించి, వారి ద్వారా స్ఫూర్తిదాయక ఉపన్యాసాలు ఏర్పాటు చేయాలని కోరారు.వేడుకలను శ్రీ పద్మావతి అమ్మవారి వేద ఆశీర్వచనంతో ప్రారంభించి, "శ్రీ పద్మావతి వైభవం" నృత్య ప్రదర్శనతో ముగించాలని జేఈవో తెలిపారు.?ఈ సమావేశంలో సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో ఆనంద రాజు, మహిళా అధికారులు, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## -మంత్రి. ఆదేశాలు మేరకు స్వర్ణాంధ్ర..స్వచ్ఛత హీ కార్యక్రమం.

## -స్వచ్ఛ రథం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో తడి చెత్త..పొడి చెత్త వ్యర్థాలను సేకరణ.

## -టిడిపి మండల అధ్యక్షులు యనమల .మదన్ మోహన్



లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ): స్రిప్ట్.(గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రత కు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు యనమల మదనమోహన్,మండల అభివృద్ధి అధికారి రెడ్డన్న లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర..స్వచ్ఛతాహీ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద ఏర్పాటు చేశారు. మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్,ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు ఉమాపతి రెడ్డి,మండల అధికారి రెడ్డన్న,అంగన్వాడీ సూపర్ వైజర్లు తో కలిసి మండల అధ్యక్షులు యనమల మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో మండల అధికారులు, ఐసిడిస సూపర్వైజర్లు, టిడిపి శ్రేణులు పరి శుభ్రత కార్యక్రమం తో పాటు ప్రతిజ్ఞ నిర్వహించారు.అనంతరం స్వచ్ఛ రథం ను ప్రారంభించి దానివల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ స్వచ్ఛ రథం గ్రామాలలో వెళ్లి తడి చెత్త పొడి చెత్త తదితర వ్యర్థాలను సేకరించి వాటి తగ్గట్లుగా ధరలు నిర్ణయించి నరుకులను ప్రజలకు అందజేస్తారన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రతి గ్రామీణ ప్రాంతం స్వచ్ఛగా ఉ ందాలని ఉద్దేశంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ కార్యక్రమాన్ని కి శ్రీకారం చుట్టిందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,టిడిపి యువ నాయకులు మౌర్యా రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి మండలం అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినకు కృషి చేస్తున్నట్లు యనమల మదనమోహన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనంతపురం గ్రామ అధ్యక్షులు సహదేవ, శంకర్, కిరణ్, రామాంజనేయులు, రిజ్వాన్, దేవానంద రెడ్డి, ముక్తార్ అహ్మద్, బోనాల ధన, ఆర్కే హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణికి ఘనంగా సన్మానం

## - హ్యూమన్ రైట్స్ నేషనల్ కమిషనర్ తాళ్లూరి ప్రసన్న కుమార్ చే ప్రదానం

మదనపల్లె ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ): నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్టేట్ హ్యూమన్ రైట్స్ కాన్ఫరెన్స్ లోచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ కవిత రాణి కి ఘణంగా సత్కరించారు. విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ లో నిర్వహించిన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, స్టేట్ హ్యూమన్ రైట్స్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యంలో మానవ హక్కులు, చట్టాల గురించి విశ్వం కాలేజ్ విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించడమే కాకుండా, మదనపల్లెలో విస్తృత సేవలు అందిస్తున్న వారికి హ్యూమన్ రైట్స్ నేషనల్ కమిషనర్ తాళ్లూరి ప్రసన్న కుమార్, నేషనల్ రీజినల్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్, సౌత్ ఇండియా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ వివిధ రాష్ట్రాల హ్యూమన్ రైట్స్ కమిషన్ డైరెక్టర్లు సమక్షంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలను కొనియాడారు. సంస్థ జనరల్ సెక్రటరీ ఏ కవితా రాణి కి జ్ఞాపిక, ప్రశంసా పత్రం, దుశ్శాలువ అందజేసి ఆమె సేవలను అభినందించారు. అనంతరం జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి మాట్లాడుతూ సంస్థ నందు నిరాధారణకు గురైన 90 మంది చిన్నారులు, పది మంది వృద్ధులతో కేవలం దాతల సహకారంతో




మాత్రమే సంస్థని నిర్వహిస్తూ, పిల్లల హక్కుల కోసం ప్రతిక్షణం పనిచేసే చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ కు సత్కారం లభించడం తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలను గుర్తించి సత్కరించిన నేషనల్ చైర్మన్ తాళ్లూరి ప్రసన్న కుమార్, వారి బృందానికి, రీజినల్ చైర్మన్ తన కంటి వేణుగోపాల్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు.



# బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

రంగారెడ్డి, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా ప్రతిమా సింగ్ శుక్రవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇదే హోదాలో విధులు నిర్వహించిన ఆమె ప్రసూతి సెలవులపై వెళ్లిన విషయం తెలిసిందే. సెలవులు పూర్తిచేసుకుని 2026 ఫిబ్రవరి 20 శుక్రవారం నాడు ఆమె మళ్లీ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్ వంటి స్థానిక సంస్థల పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల సమన్వయం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బాధ్యతలలో కీలక భాగం. ప్రతిమా సింగ్ తిరిగి బాధ్యతలు స్వీకరించడంతో స్థానిక సంస్థల అభివృద్ధి పనులకు మరింత వేగం అందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రేణిగుంట విమానాశ్రయ అభివృద్ధిపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమీక్ష



తిరుపతి ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ): : తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతి చేరుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి విమానాశ్రయ అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో కలిసి కీలక సమీక్ష నిర్వహించారు.రన్‌వే బలోపేతం, సింపుల్ అప్రోచ్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు, మరియు ప్రహరీ గోడ నిర్మాణ పనులను యుద్ధప్రతిపదికన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.విమానాశ్రయ విస్తరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, మ్యూటేషన్ ప్రక్రియలను జిల్లా యంత్రాంగం సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని సూచించారు.నూతనంగా నిర్మించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, సాంకేతిక భవనం, మరియు విస్తరించిన టెర్మినల్ భవనంలోని సౌకర్యాలను మంత్రి స్వయంగా పరిశీలించారు.ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా వాణిజ్య అనుమతులు, అధునాతన సి.ఎన్.ఎస్. ప్రాజెక్టులను వేగవంతం చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో సేవలు అందించాలని అధికారులను కోరారు.?ఈ సమావేశంలో పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సింహ, ఎఎఐ చైర్మన్ విపిన్ కుమార్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సిద్ధవటం మండలంలో మామిడి పూతకు భారీ నష్టం

## - ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి



సిద్ధవటం ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ): సిద్ధవటం మండలం టక్కోలి, జ్యోతి, పొన్నవోలు, యస్ రాజంపేట తదితర గ్రామాలలో మామిడి పంట తీవ్రంగా దెబ్బతింటోంది. ఈ సీజన్‌లో వచ్చిన మామిడి పూతకు పురుగుల బెడద పెరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఇప్పటికే పలు రకాల మందులు పిచికారీ చేస్తున్నప్పటికీ, పురుగుల ప్రభావం తగ్గకపోవడంతో పూత దశలోనే మామిడి కాయలు రాకుండా పోతున్నాయని వారు వాపోతున్నారు. దీనివల్ల ఈ ఏడాది దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఖర్చులు పెరిగి, ఆదాయం తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులను రంగంలోకి దించి పంట నష్టాన్ని అంచనా వేసి, తగిన సాంకేతిక సూచనలు మరియు పరిహారం చర్యలు చేపట్టాలని పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి కోరుతున్నారు. "ఇది రైతు ప్రభుత్వం" అని పేర్కొంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మామిడి పంటపై ఆధారపడిన ఈ ప్రాంత రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి అభిప్రాయపడుతున్నారు.

# అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండండి

## -వరదయ్యపాలెం ఎస్ఐ మల్లికార్జున్



తిరుపతి ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ): ఇటీవల ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరదయ్యపాలెం ఎస్.ఐ మల్లికార్జున్ సూచించారు. రహదారులపై ప్రయాణించే వారు, వాహనదారులు చిన్న నిర్లక్ష్యం వహించినా పెద్ద నష్టానికి దారితీసే ప్రమాదం ఉ ందని ఆయన హెచ్చరించారు.రాత్రి వేళల్లో గుంపులుగా తిరుగుతున్న వారు, వాహనాల చుట్టూ అనుమానాస్పదంగా తచ్చాడే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. వాహనాలను పార్క్ చేసేటప్పుడు చీకటి ప్రదేశాల్లో కాకుండా, వెలుతురు ఉన్న సురక్షిత ప్రాంతాలను ఎంచుకోవాలి. రోడ్డు పక్కన విశ్రాంతి తీసుకునే ప్రయాణికులు మరింత అప్రమత్తంగా ఉండాలి.అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దు. విలువైన వస్తువులను ఇతరులకు కనిపించేలా వాహనాల్లో లేదా బయట ఉంచరాదు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే 9440900725 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని అన్నారు

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

## - నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తన తో జీవించండి

## - రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పెండ్లిమర్రి సి.ఐ చల్లని దొర



పెండ్లిమర్రి ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ): జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు నేరనియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పెండ్లిమర్రి పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి పెండ్లిమర్రి సి.ఐ చల్లని దొర శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెండ్లిమర్రి సి.ఐ చల్లని దొర హెచ్చరించారు.

# కళ్యాణ మండపం టీటీడీదా - ఎమ్మెల్యే ఆకేపాటిదా...

**-మనుషుల సొమ్మే కాదు దేవుని సొమ్ము కాజేసే నైజం వైసీపీ నాయకులది...**

**-56/1 సర్వే నెంబర్ లో ఉన్న భూమి మీకు ఎలా వచ్చింది...**

**-టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట.ఫిబ్రవరి. ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : ఆకేపాటి ఎస్టేట్లో ఉన్న కళ్యాణ మండపం టీటీ డీదా - లేక రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటిదా అని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రశ్నించారు. శనివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనుషుల భూములనే కాకుండా దేవుడికి ఇచ్చిన భూములను కూడా కాజేసే వైసీపీ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, విమర్శించారు. అదేవిధంగా రాజంపేట ఎమ్మెల్యేగా ఉన్న ఆకేపాటి అమర్నాథరెడ్డి ఏకంగా వెంకటేశ్వర స్వామికి నామాలు పెట్టినాడని టిడిపి నాయకుల పోరాటంతో తిరిగి తప్పు తెలుసుకుని దేవుని భూమిని తిరిగి రాసిచ్చారని,మరి దేవుని విషయంలో తప్పు చేసింది నువ్వు కాదా ఆకేపాటి అని ప్రశ్నించారు. ఆకేపాటికి పలు ప్రశ్నలు వేశారు.సర్వేనెంబర్ 56/1 లో ఐదు ఎకరాల 60 సెంట్లు మీకు ఎలా వచ్చిందని, ఆర్ ఎస్ ఆర్ ప్రకారం ఉన్న వ్యక్తులకు మీకు సంబంధం ఏంటని, వారి దగ్గర మీరు భూములు కొన్నారా లేక దౌర్జన్యంగా కొట్టేశారా అని ప్రశ్నించారు. 2021 సంవత్సరంలో ఆభూమిని టీటీడీకి డాక్యుమెంట్ నెంబర్ 2096/21 లో రాసియ్యలేదా?,మరి టీటీడీకి రాసిచ్చిన భూమిని తిరిగి మీ భార్య పేరుతో 2023వ సంవత్సరంలో డాక్యుమెంట్ నెంబర్ 1721/23 లో ఎలా రిజిస్టర్ చేసి ఇచ్చారని,నువ్వు దేవ దేవునికి చేసిన మోసాన్ని పసిగట్టి టిడిపి నాయకులు చేసిన పోరాటం వల్ల తిరిగి టీటీడీ పేరుతో 2025 వ సంవత్సరంలో డాక్యుమెంట్ నెంబర్ 1383/25 లో రాసియ్యలేదా, స్వయంగా ఎన్నికల సమయంలో వీటిలోనే ఆకేపాటి ఈ విషయాన్ని పొందుపరిచారన్నారు.టీటీడీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమండపం కోసం నిధులు కేటాయించిందని,అయితే నేటికీ ఆ కళ్యాణ మండపం ఆకేపాటి ఎస్టేట్ కాంపౌండ్ లోనే ఉండడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా టీటీడీ నిధులతో నిర్మించిన కళ్యాణ మండపము కూడా మీ కబ్జా కబంధహస్తాలలో ఇరుక్కుపోయిందని,ఇప్పటికీ అది ప్రజలకు అందుబాటులోకి రాలేదని, మరి ఆకేపాటి కాంపౌండ్ లో టిటిడి కళ్యాణమండపం ఎందుకు ఉందో తెలపాలని ఆయన ప్రశ్నించారు.కోట్ల రూపాయలతో నిర్మించిన కళ్యాణమండపం ప్రజలకు అందుబాటులో లేకుంటే మరి ఎవరి కోసం ఆ కళ్యాణ మండపం నిర్మించారని ఆయన ప్రశ్నించారు. దేవుని పేరుతో దోచుకొని తిరిగి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారనీ,ఆకేపాటి ఎలక్షన్ అఫిడవిట్ లో కూడా మీ దోపిడి స్పష్టం చేస్తున్నాయన్నారు.తప్పు చేసిన వారికి శిక్ష తప్పదనీ,దేవుని గురించి మాట్లాడే అర్హత ఆకేపాటికి గాని,వైసీపీ నాయకులకు గానీ లేదని ఆయన తెలియజేశారు. ఆకేపాటి భూ దందాపై చర్యలు తప్పవనీ,వైసిపి నాయకుల భూ దందా పై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని,ఆయన హెచ్చరించారు. దేవునితో రాజకీయం చేస్తే గత ఎన్నికల కంటే దారుణంగా వైసీపీ పరిస్థితి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బనర్సయ్య నాయుడు,ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ చంద్రమౌళి,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

**-కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం**

**-జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్**



అనకాపల్లి. ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారానే చెత్త లేని వాతావరణాన్ని సాధ్యం చేయగలమని అనకాపల్లి జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ అన్నారు. శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, పరిసరాలు పరిశుభ్రం చేసే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందని,ప్రజల సహకారంతో అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేపట్టి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఇళ్ల చుట్టూ చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వ్యాధులు నివారించవచ్చని వెల్లడించారు. స్వచ్ఛతను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. అలా చేయడం ద్వారా మన కుటుంబం,మన జిల్లా,మన దేశ ప్రజల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.వ్యర్థాలను తగ్గించడం, చెత్తా చెదారం లేని పరిసరాలను ఏర్పాటు చేసుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ రహిత పద్ధతులు,ఘన వ్యర్థాల నిర్వహణ,ప్రజల భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు,కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్,అనకాపల్లి ఎంపీడీఓ పి.ఆశాజ్యోతి, డి ఎల్ పి ఓ మూర్తి,అనకాపల్లి డిప్యూటీ ఎంపీడీఓ రాము,పంచాయతీ అభివృద్ధి అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత, విద్యార్థులు, మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాలను అందించాలి

**- మదనపల్లె ను ఐటి కారిడార్ గా తీర్చిదిద్దెలా కృషి చేయాలి**
**- రైతుల ప్రయోజనాల కోసం శీతల గిడ్డంగులు, పల్ప్ యూనిట్లు నెలకొల్పాలి**
**- అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడి అభివృద్ధి కి బాటలు వేయాలి**
**- రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ డిమాండ్**
**- అన్నమయ్య జిల్లాకు మదనపల్లె పేరు చేర్చడం అంటే బలిజలను చులకన చేయడమే**

మదనపల్లె ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : గత నాలుగు ఏళ్ళగా మదనపల్లె జిల్లా కోసం బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేయడం జరిగిందని, అది జరగక పొగ అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని మదనపల్లె కు మార్చడం జరిగిందని రాయల్ యూత్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం రాయల్ యూత్ సొసైటీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పేరును శ్రీకృష్ణదేవ రాయల జిల్లాగా పెట్టాలని కోరుతూ బిసి రాష్ట్ర మంత్రి జనార్ధన్ రెడ్డికి, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులకు, కూటమీ పార్టీల నాయకులకు, మదనపల్లి ఎమ్మెల్యే కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అయితే బలిజల విజ్ఞప్తిని పరిగణలోకి తీసు కోకుండా అన్నమయ్య జిల్లాకు మదనపల్లె అన్నమయ్య జిల్లాగా మార్చడం అంటే బలిజ సామాజిక వర్గాన్ని చులకన చేయడమే అన్నారు. జిల్లా కేంద్రమైన మదనపల్లె నందు మహిళలు, యువత, విద్యార్థులు, నిరు ద్యోగులకు ఉద్యోగ మరియు ఉపాధి కల్పన కోసం ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడి సబ్సిడీ రుణాలు అందించే గట్టి ప్రయత్నం చేయాలని కోరారు. మదనపల్లి డివిజన్ లో అత్యధికంగా రైతులు టమోటా పంట సాగు చేసుకుంటున్నారని, అయితే సరైన గిట్టుబాటు ధరల రేఖ మద్దతు ధరలు అందక రైతులు అప్పులు ఊబిలో చిక్కుకుపోతున్నారని, అంతే కాకుండా మామిడి, పూలు, కూరగాయలు, ఉద్యానవన పంటలు సాగు రైతులు వున్నారని, వారి కోసం ప్రభుత్వం వెంటనే శీతల గిడ్డంగులను నిర్మించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా చేనేత రంగానికి కేంద్రంగా మదనపల్లె వృద్ధి చెందుతున్న నేపథ్యంలో మహిళలు, నేతన్నలకు చిన్న తరహా పరిశ్రమలు, హ్యాండ్లూమ్స్, పవర్ లూమ్స్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎం




ఎస్ ఎం ఈ కింద సబ్సిడీ రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న విప్లవాత్మక మార్పులతో మదనపల్లె ను ఐటి హబ్ గా ఏర్పాటు చేసేందుకు యువతకు విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను విదేశాలు ఇతర రాష్ట్రాల్లో అందించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై శాసనసభ సమావేశాలు ముగిసే లోపు ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించి వీటిపై ప్రభుత్వం స్పందించే విధంగా ఒప్పించాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. అదేవిధంగా రైతన్నకు అండగా నిలిచేందుకు పల్ప్ తయారీ యూనిట్లను నెలకొల్పా లన్నారు. యువత, విద్యార్థులు, రైతులు కు ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం తో వ్యసనాలకు బానిసై కుటుంబాలకు దూర మవుతున్నారని గుర్తు చేశారు. స్వల్ప కాలంలో ఆదాయం పెంపొందించే విధంగా నియోజక వర్గంలో చేతివృత్తులు, స్వయం ఉపాధి రంగాల్లో యువతను, నిరు ద్యోగులను ప్రోత్సహించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. నియోజక వర్గం, జిల్లా కేంద్రంలో దీర్ఘకాలిక ప్రయోజనాలను పరిగణలోనికి తీసుకుంటూనే యువతను మహిళలను రైతాంగాన్ని నిరుద్యోగులను ఆదుకునే గట్టి ప్రయత్నాలు చేపట్టాలని కోరారు.

# రాష్ట్రంలోని స్కూళ్లు, సంక్షేమ హాస్టళ్లకు స్టీమ్ రైస్ సరఫరా

**-35 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి, ఆహార నాణ్యత పెంపుకు కీలక నిర్ణయం**

హైదరాబాద్, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లు, సంక్షేమ హాస్టళ్లకు స్టీమ్ రైస్ సరఫరా చేయాలని తెలంగాణ సివిల్ సప్లయ్స్ శాఖ నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా విద్యార్థులకు అందించే భోజన నాణ్యత గణనీయంగా మెరుగుపడనుందని ఆశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది విద్యార్థులు ఈ నిర్ణయం వల్ల లబ్ధి పొందనున్నారు. స్టీమ్ రైస్‌ను మిల్లులో ఆడించే ముందు ఆవిరితో ప్రాసెస్ చేయడం వల్ల గింజలు విరగకుండా దృఢంగా ఉంటాయి. దీంతో వండిన అన్నం రుచిగా, పొడిగా ఉండటంతో పాటు పోషక విలువలు కూడా మెరుగ్గా నిల్వ ఉంటాయి. సాధారణ బియ్యంతో పోలిస్తే స్టీమ్ రైస్ నాణ్యత అధికంగా ఉండటం వల్ల విద్యార్థులకు ఆరోగ్యకర మైన ఆహారం అందే అవకాశముంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార భద్రత దృష్ట్యా ముఖ్యమైన అడుగుగా భావించవచ్చు. సంక్షేమ హాస్టళు పాఠశాలల్లో భోజన నాణ్యతపై తరచూ వినిపించే విమర్శలకు ఇది సమాధానంగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. స్టీమ్ రైస్ వాడకం వల్ల వ్యర్థం తగ్గడంతో పాటు నిల్వ సామర్థ్యం కూడా పెరుగుతుంది. మొత్తం మీద ఈ నిర్ణయం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు, విద్యా వాతావరణ మెరుగుదలకు దోహదపడ నుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యా వర్గాలు స్వాగతిస్తున్నాయి.

# మియాపూర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం

**-రాజ్ మొహ్మద్ కుంటా వద్ద మృతదేహం లభ్యం**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : సైబరాబాద్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం తో కలకలం రేగింది. క్రైమ్ నెంబర్ 281/2026 కింద బిఎన్ ఎస్ఎస్ చట్టం సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేశారు. 2026 ఫిబ్రవరి 19 ఉదయం సుమారు 9.00 గంటల సమయంలో సాయి నగర్, ఓల్డ్ హఫీజ్‌పేట్ ప్రాంతంలోని రాజ్ మొహ్మద్ కుంటా వద్ద సుమారు 40 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని పురుషుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని స్థానిక నివాసి ఎం.డి.సత్తార్ పోలీసులకు తెలియజేశారు. మృతుడు ప్రాంతంలో తరచూ బిక్షాటన చేస్తూ వ్యర్థ కాగితాలు, బాటిళ్లు సేకరించే వ్యక్తిగా స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ కె. సావిత కేసును నమోదు చేసి, తదుపరి దర్యాప్తును ఏఎస్ఐ గజేంద్ర నాయుడుకు అప్పగించారు. మృతుడి వివరాలు, మరణానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల కేసు నమోదు వేగంగా జరిగింది. మృతుడి గుర్తింపు కోసం పోలీసులు స్థానికుల సహకారం కోరుతున్నారు. అనుమానాస్పద పరిస్థితులు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది.

# రంగారెడ్డి కలెక్టరేట్ లో యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

రంగారెడ్డి, ఫిబ్రవరి 22,(నేటి శుభోదయ) : రంగారెడ్డి జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఫిబ్రవరి 23వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా కొనసాగనుంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తవడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .